ప్రకాశం జిల్లా తేది:12.10.2022

నాటు సారా తయారీని ఉపాధిగా ఎంచుకున్న వారిని గుర్తించి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మరియు పునరావాసం కల్పించాలని జిల్లా కలెక్టరు శ్రీ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ప్రకాశం భవనంలోని కలెక్టరు కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

గత 6 నెలలుగా "ఆపరేషన్ పరివర్తన" కార్యక్రమంలో భాగంగా సారా తయారు చేసే గ్రామాలపై విస్తృతంగా దాడులు నిర్వహించి, నిందితులను అరెస్టులు చేసి కేసులు పెట్టి జైళ్లకు పంపినట్లు కలెక్టరు చెప్పారు. ఈ కేసులలో ఛార్జిషీట్లు దాఖలు చేశామన్నారు. ఐదుగురు మీద పి.డి.యాక్టు నమోదు చేశామన్నారు. కొంత మందిని జిల్లా నుంచి బహిష్కరించామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.ఈ.బి. మరియు పోలీసు శాఖలు సంయుక్తంగా సారా తయారు చేసే 37 గ్రామాలలో 140 మందిని గుర్తించారన్నారు. వీరికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే అంశాలపై పలు అభివృద్ధి, సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో ఈ సందర్భంగా కలెక్టరు చర్చించారు. ఈ గ్రామాలలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయో లేదో వాలంటీర్లతో గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఈ పథకాలు అందని వారిని గుర్తించి, వారికి కూడా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రత్యామ్నాయంలో భాగంగా అర్హులైన వారికి తక్షణమే ఉపాధి కల్పించడంతోపాటు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా స్వయం ఉపాధికి అవసరమైన శిక్షణ కూడా ఇప్పించాలని కలెక్టరు ఆదేశించారు.

జిల్లా ఎస్పీ శ్రీ మలిక గర్గ్ ఐపీఎస్ గారు మాట్లాడుతూ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ జీవితాన్ని వ్యర్థం చేసుకోవద్దని సూచించారు. నాటుసారా తయారీదారులకు మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అలాగే నాటు సారా తయారీకి పాల్పడటం, చట్టా రీత్యా నేరమంటున్న విషయాన్ని నాటు సారా తయారుదారులు గుర్తించాలని కోరారు.

ఈ సమావేశంలో ఎస్.ఈ.బి.జిల్లా అధికారి వై.సూర్యచంద్రరావు, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారి లక్ష్మానాయక్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. శ్రీనివాస విశ్వనాథ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథం, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథం, జిల్లా ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్, ఒంగోలు ఎస్.ఈ. బి. ఈ.ఎస్. ఆవులయ్య, ఒంగోలు, మార్కాపురం ఎస్.ఈ.బి. అధికారులు శ్రీనివాసులు నాయుడు, సుధీర్ బాబు, గిద్దలూరు ఎస్.ఈ. బి. అధికారి అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.







